క్లుప్తంగా

సామాజిక సంఘాలు నిర్మించుకోవాలి



మాట్లాడుతున్న ప్రేమ్‌కుమార్

తుంగతుర్తి : సమాజంలో ఆర్థిక, రాజకీయ దోపిడీ, హింసలను అణచివేసేందుకు యువత సామాజిక సంఘాలను నిర్మించుకోవాలని కాసా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎన్. ప్రేమ్‌కుమార్ అన్నారు. యువత శక్తి, సామర్థ్యాలు పెంచుకోవాల్సిన అంశంపై మంగళవారం మండల కేంద్రంలో కాసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత సమాజంలో మార్పునకు నాంది పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గొడ్డలి నర్సన్న, మంగమ్మ, మధుసూదన్, ధనమ్మ, నీలమ్మ, మనోజ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నష్టం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పలువురి ఇళ్లలో ఎలక్ట్రానిక్ సామగ్రి కాలిపోయి ఇంటికి సుమారు రూ. 50 వేల చొప్పున నష్టపోయారని ఎంపీటీసీ సభ్యురాలు నర్సింగ నాగమ్మశ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అకస్మాత్తుగా ఇళ్లలో విద్యుత్ సరఫరాలో సమస్య ఏర్పడి మెయిన్‌రోడ్డులోని 40మంది ఇళ్లలో ఎలక్ట్రానిక్ సామగ్రి పూర్తిగా కాలిపోయిందని చెప్పారు. ఈ విషయమై సంబంధిత మండల అధికారులకు ఫిర్యాదు చేస్తే స్పందించడం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నర్సింగ కృష్ణమూర్తి, శిగ నసీర్‌గౌడ్, మాదగాని విక్రం, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, రవి, శోభన్, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని మాచారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాలయానికి మాచారం ఆవాసం అనిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ముదిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ. 2లక్షలు, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.లక్షా116లు, గడ్డం మురహరిరెడ్డి రూ. 75వేలు విరాళం ప్రకటించారు. ఆ నగదును మంగళవారం దేవాలయ కమిటీ చైర్మన్ బొల్లక బొబ్బయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామయ్య, లింగయ్య, దేవయ్య, సోమయ్య, సాదయ్య, నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా మోదుగు నర్సిరెడ్డి



నర్సిరెడ్డి

పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య దేవాలయ కమిటీ చైర్మన్‌గా గ్రామానికి చెందిన మోదుగు నర్సిరెడ్డిని నియమించినట్లు సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి మంగళవారం తెలిపారు. కార్యక్రమంలో రైతు విభాగం మండల అధ్యక్షుడు గుర్రం అమృతారెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, గొబ్బి సందీప్, రమేష్, తిరపతయ్య, వెంకటయ్య, జాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

పెన్‌పహాడ్ : నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి గ్రామంలో దళిత టీచర్‌ను అవమానించిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. దళితుడైన మల్లికార్జున్‌ను కులం పేరుతో ఘోరంగా అవమానపర్చిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు శ్రీను, కనకయ్య, ఆనంద్, వెంకన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

సూర్యక్షేత్రాన్ని సందర్శించిన శివమాలధారులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రాన్ని మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి చెందిన శివమాలధారులు సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, గణపురం నరేష్, గురుస్వామి చింతపండు వెంకటేష్, మాలధారులు గణపురం ఇంద్రదాసు, ఎలుగల కుమారస్వామి, బొడ్డు రమేష్, గంజి వెంకటేష్, రావులపల్లి సంతోష్, ఉమేష్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న శివమాలధారులు

నత్తనడకన ‘డబుల్’ పనులు

- తుంగతుర్తిలో మూడేళ్లుగా కొనసాగుతున్న ఇళ్ల నిర్మాణాలు
- ఇప్పటివరకు 75శాతం పనులు పూర్తి
- అర్హులకు తప్పని ఎదురుచూపులు



తుంగతుర్తిలో నిర్మాణదశలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇల్లు

తుంగతుర్తి : ఏళ్లు గడుస్తున్నా పేదోడి సొంతింటి కల, కలగానే మిగులుతోంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు నత్తనడక సాగుతున్నాయి. తుంగతుర్తి మండల కేంద్రంలో 2016లో 18 డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం 2019లో ఈ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. కానీ మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు 75శాతం మాత్రమే నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 25శాతం ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. గ్రామంలో చేపట్టిన డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో ఇళ్ల చుట్టూ ప్రహరీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. బాత్‌రూం, సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలు ఇంకా జరుగలేదు. విద్యుత్ సరఫరా వంటి పనులు చేపట్టాల్సి ఉంది. ఇవన్నీ పూర్తయ్యే సరికి మరో 6 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిర్మాణాలు పూర్తిచేయాలి



తుంగతుర్తి మండల కేంద్రంలో చేపట్టిన డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలి. పనులు చేపట్టి మూడేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి కాలేదు. అధికారులు చొరవ తీసుకొని వేగంగా పనులు పూర్తిచేయించాలి. అర్హులైన పేదలను గుర్తించి ఇళ్లను పంపిణీ చేయాలి.

– కొండ రాజు, తుంగతుర్తి

పేదలకు ధైర్యం ఇచ్చేందుకే పాదయాత్ర

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రమేష్‌రెడ్డి



మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : ఎలాంటి రాజకీయ లబ్ధి ఆశించకుండా కేవలం పేద ప్రజలకు ధైర్యం ఇచ్చేందుకే నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జే ఫంక్షన్ హాల్‌లో జరిగిన నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంతృత్వ పాలన సాగిస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికలు వస్తే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు డబ్బుల సంచులతో ప్రజల వద్దకు వస్తున్నారని, వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రేపు సోలిపేట నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర బీఆర్ఎస్ పతనానికి నాంది అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నడ్డా పదవీకాలం పొడిగింపుపై హర్షం

అర్వపల్లి : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ అధ్యక్షుడిగా నడ్డా పదవీకాలాన్ని పొడిగించడం పట్ల ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

వేతనాల విడుదలలో అధికారుల నిర్లక్ష్యం



మాట్లాడుతున్న గంట నాగయ్య

దురాజ్‌పల్లి : మోడల్ స్కూల్ హాస్టల్‌లో పనిచేస్తున్న వర్కర్స్‌కి వేతనాలు విడుదల చేయకుండా అధికారులు ఐదు నెలలుగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రగతిశీల మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్ అసోసియేషన్ సమావేశాన్ని ఆ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్స్‌కు జీతభత్యాలు సకాలంలో అందక ఆకలి మంటలతో అలమటిస్తున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాణి, విమల, మంగమ్మ, ఎల్.పద్మ, కళావతి, ఎస్.పద్మ పాల్గొన్నారు.

పీఏసీఎస్ క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి : రైతు సేవా సహకార సంఘం అభివృద్ధికి రైతులు కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన రైతు సేవా సహకార సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించాలని సిబ్బందికి సూచించారు. సొసైటీలో యూరియా, డీఏపీ బస్తాలను రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి, రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. అనంతరం రైతు సేవా సహకార సంఘం 2023 క్యాలెండర్లను ఆవిష్కరించి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మోడెం శ్రీలత, సీఈఓ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, మల్లయ్య, మజీద్, భిక్షంరెడ్డి, ఈదప్ప, పూలమ్మ, రవీందర్‌రెడ్డి, చాంప్లా, యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన



మాట్లాడుతున్న చిప్పలపెల్లి రవి

నూతనకల్ : సమాజంలో లింగ వివక్ష నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యుడు చిప్పలపెల్లి రవి అన్నారు. మంగళవారం తాళ్లసింగారం ఆవాసం కొత్తగూడెంలో కిషోర బాలికలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు బాలబాలికల మధ్య ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా విద్యాబుద్ధులు నేర్పించాలని కోరారు. బాలురతో సమానంగా బాలికలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించినట్లయితే లింగవివక్ష నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మరికంటి ఇందిర, నవ్య, మేఘన, పూజిత, మాధవి, హర్షిత పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరుతున్న నాయకులు

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. జాజిరెడ్డిగూడేనికి చెందిన వివిధ పార్టీల నాయకులు బోయపల్లి ప్రవీణ్, పున్న నరేష్, రాచర్ల సతీష్‌తో పాటు మరికొంత మంది మంగళవారం బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుంభం నాగరాజు, పున్న హరిప్రసాద్, కోటమర్తి మల్లయ్య, యాదయ్య, యాగానందం, కుంభం నాగరాజు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతుడికి పుష్పాలంకరణ



పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు, భక్తులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఇటీవల ప్రతిష్ఠించిన అభయాంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచి స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ నిర్వహించారు. అనంతరం మహానివేదన, తీర్థ ప్రసాద వితరణ గావించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు కనమర్లపూడి శ్రీనివాసరావు, విజయలక్ష్మి, గాలి శ్రీనివాస్‌గౌడ్, ఉదయలక్ష్మి, చిలకరాజు వీరస్వామి, అనంతం, పగిడిమర్రి శివకుమార్, తేజశ్రీ, ఎర్ర నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న శ్రీనివాస్ మిత్రులు

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో ఉన్న ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో మంగళవారం మండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన చెరువుపల్లి శ్రీనివాస్ (ఆసిఫ్‌నగర్ సీఐ) పుట్టినరోజు సందర్భంగా ఆయన మిత్రులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేమూరి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాస్ మిత్రబృందం పాలంపల్లి వెంకటరామయ్య, బొమ్మ చినవెంకన్న, కారింగుల సైదులు, గంగూరి సంతోష్‌కుమార్, చెరువుపల్లి శ్రీనివాస్, చెరువుపల్లి లింగయ్య, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలతో మహిళల్లో చైతన్యం



బహుమతులు అందిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : ముగ్గుల పోటీలతో మహిళల్లో చైతన్యం వెల్లివిరిసిందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని 45వ వార్డులో పద్మశాలీ యువజన సంఘం, జీ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల విజేతలకు మంగళవారం ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా, సమాజానికి మంచి సందేశాలు అందించేలా ముగ్గులు వేసిన మహిళలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, గండూరి పావని కృపాకర్, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి ప్రకాష్, గండూరి కృపాకర్, పద్మశాలీ సంఘం జిల్లా నాయకుడు అప్పం శ్రీనివాస్, మిట్టగోల యుగంధర్, పిషిక వీరయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు నూకల మధుసూదన్‌రెడ్డి, నూకల వెంకట్‌రెడ్డి, మిర్యాల కృష్ణమూర్తి, కొండపల్లి లక్ష్మారెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, తెరటపల్లి సతీష్, బజ్జూరి శ్రీనివాస్, న్యాయ నిర్ణేత డాక్టర్ దుర్గాబాయి, న్యాయవాది రమాదేవి పాల్గొన్నారు.

పెద్దగట్టు వద్ద పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, తదితరులు

చివ్వెంల : మండల పరిధిలోని దురాజ్‌పల్లి శ్రీలింగమంతుల స్వామి (పెద్దగట్టు) జాతర అభివృద్ధి పనులను సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మంగళవారం ప్రారంభించారు. ఫిబ్రవరి 5 నుంచి 9 వరకు జాతర జరుగనుండటంతో కంపచెట్ల తొలగింపు, ఖాళీ స్థలాలు లెవలింగ్ చేయడం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ జాటోతు లక్ష్మీ మకట్‌లాల్, ఈఈ ప్రసాద్, సారగండ్ల శ్రీనివాస్, ఎండీ గౌసొద్దీన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి



సూర్యాపేట : మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్



సూర్యాపేట : మాట్లాడుతున్న ప్రకాష్



ఆత్మకూరులో మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్

సూర్యాపేట : నేడు ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 7, 24, 26, 27, 28, 29, 30, 19 వార్డుల్లో కౌన్సిలర్ల అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి వెంకటేశ్వరరావు, బండారు రాజా, కక్కిరేణి నాగయ్యగౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు నిమ్మల స్రవంతి శ్రీనివాస్‌గౌడ్, కుంభం రేణుకారాజేందర్, బత్తుల లక్ష్మి, జానీయాదవ్, చిరువెల్ల లక్ష్మీకాంతమ్మ, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, అనంతుల యాదగిరిగౌడ్, బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్, వార్డు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిరావాలి..

ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు గండూరి ప్రకాష్ అన్నారు. మంగళవారం 36వ వార్డులో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రాచకొండ కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్గూరి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ సభను విజయవంతం చేయాలని జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ సభకు ఆత్మకూరు మండలం నుంచి పదివేల మందికి తగ్గకుండా కార్యకర్తలను తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, సర్పంచ్‌లు వీరారెడ్డి, శేఖర్‌రెడ్డి, రవీందర్, దావీదు పూలమ్మ, ఎంపీటీసీలు నేరెళ్ల వెంకన్న, వెంకటరెడ్డి, రవీందర్, వీరారెడ్డి, మంజుల, శారద, తంగెళ్ల మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : నేడు ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్యయాదవ్ కార్యకర్తలను కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు భూరెడ్డి సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, బత్తుల సాయిలుగౌడ్, బిక్కి బుచ్చయ్య, బద్ధం ప్రశాంత్‌రెడ్డి, బత్తుల విజయ్, మాన్‌సింగ్, బద్ధం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : నేడు ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. మంగళవారం లింగాల, న్యూబంజారాహిల్స్, చినగారకుంట, చినసీతారాంతండా, చెట్లముకుందాపురం, తంగెళ్లగూడెం, చీదెళ్ల గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మామిడి అంజయ్య, పరెడ్డి సీతారాంరెడ్డి, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం అమృతారెడ్డి, మామిడి వెంకన్న, బాదె ఈశ్వరమ్మ, నాగార్జున, దంతాల వెంకన్న, గోవిందరావు, శాలిబాయి, లక్ష్మణ్, భిక్షం, భరత్, దుర్గయ్య, సైదులు, ఆవుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ఖమ్మంలో నేడు జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు సీఎం కేసీఆర్‌తోపాటు, ఢిల్లీ, కేరళ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత జరిగే మొదటి సభ కావడంతో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, యారాల రాంరెడ్డి, దోమల బాలమల్లు, ఈరెటి అంజయ్య, పాదిల రమేష్, ఈదుల కిరణ్, యారాల నర్సింహారెడ్డి, కూరం వెంకన్న యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఖమ్మంలో నేడు జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు, జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు గుండగాని సోమేష్‌గౌడ్ మంగళవారం కోరారు.

కంటి వెలుగు ఏర్పాట్ల పరిశీలన



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న అధికారులు



మద్దిరాల ప్రభుత్వ పాఠశాలలో..

పెన్‌పహాడ్ : జల్మాలకుంట తండాలోని కంటి వెలుగు సెంటర్ ఏర్పాట్లను ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 19న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. తండాలోని ప్రజలందరూ కంటి వెలుగు శిబిరానికి హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, సర్పంచ్ రేచల్, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో గురువారం నుంచి జరిగే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా మత్స్యశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి రూపేందర్‌సింగ్ కోరారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించే జాజిరెడ్డిగూడెంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డు తీసుకొని వచ్చి ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ పి. విజయ, ఎంపీఓ సందీప్‌కుమార్, సీహెచ్‌ఓ ఎల్. చరణ్, పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, వీఆర్ఏ చింతల వీరయ్య, బోయపల్లి వీరయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ సరోజ మంగళవారం తెలిపారు. ప్రజలు ఈ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుకు సహకరించాలి

ఆత్మకూర్ (ఎస్) : ఈ నెల 19నుంచి జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజా ప్రతినిధులు సహకారం అందించాలని జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ అన్నారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్యసమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభలో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్ల స్వర్ణలత, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, తహసీల్దార్ హేమమాలిని, వైస్ ఎంపీపీ నేరెళ్ల వెంకన్న, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

నడిగూడెం : మండలంలో వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ తాగునీటిని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఇంటింటికీ సరఫరా అయ్యేవిధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రతిష్టాత్మంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులను అప్‌గ్రేడ్ చేసి, పూర్తి స్థాయిలో పేదలకు వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. బీహార్ రాష్ట్రం నుంచి కూలీలు మన ప్రాంతానికి వచ్చి నాట్లువేయడం గర్వంగా ఉందని అన్నారు. మండలంలో విద్యుత్, రహదారుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వల్లాపురం సర్పంచ్ వట్టికూటి చంద్రయ్య, ఎంపీటీసీ పల్లా నర్సిరెడ్డిలు.. తమ గ్రామంలో ఇళ్ల మధ్య విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరించారు. అలాగే శ్రీరంగాపురంలో 24 గంటలు వీధిదీపాలు వెలుగుతున్నాయని, విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ లంజపల్లి నాగేశ్వరరావు కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు బాణాల కవిత, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఎం.ఎర్రయ్య, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు స్థలం కొనుగోలు చేసిందని తెలిపారు. కానీ ఆ స్థలాలను ఇంతవరకు పంపిణీ చేయపోవడంతో ఇళ్లులేని నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇళ్లు నిర్మించుకునేందుకు రూ. 5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు సీపీఎం నాయకులు కండె భిక్షం, మొల్కపురి మహేందర్, మొల్కపురి మల్లయ్య, వీరయ్య, స్వరూప, పద్మ, నాగమ్మ, యాదమ్మ, సైదమ్మ, రాములమ్మ తదితరులు ఉన్నారు.

బహుమతుల ప్రదానం



బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ శేఖర్

అర్వపల్లి : క్రీడలతో శారీరక, మానసికోల్లాసం చేకూరుతుందని పర్సాయపల్లి సర్పంచ్ పుప్పాల శేఖర్ అన్నారు. పంది సైదులుమహరాజ్ జ్ఞాపకార్థంగా పర్సాయపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడోత్సవాలు మంగళవారం ముగిసాయి. ఈ సందర్భంగా మహరాజుల టీం ప్రథమ బహుమతి, బంజారాయూత్ ద్వితీయ బహుమతి, 11 బుల్లెట్స్ టీం తృతీయ బహుమతి గెలుచుకోగా వారికి కప్‌లు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పంది ధనుంజయ్, వార్డు సభ్యులు ప్రభాకర్, సంతోష, లచ్చిరాం పాల్గొన్నారు.

19న ఎమ్మార్పీఎస్ సదస్సు

నడిగూడెం : చిట్యాలలో ఈ నెల 19న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఉమ్మడి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బొజ్జ సైదులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ దున్నా అభిమన్యు, పందిటి నవీన్‌కుమార్, దున్నా గోపి, గంటెపంగు నవీన్, జి.నమ్రుత్, రాజా, వంశీ, సాయి, సుధాకర్ పాల్గొన్నారు.